01ATP21F_01ATP21F.qxd 21-08-2025 PM 11:18 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 22 ఆగష్టు 2025 పేజీలు : 04


# కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుంది: ఎమ్మెల్యే అమిలినేని

- ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- భవన నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



ఎన్జీవోల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



ఎమ్మెల్యే ను ఎన్జీవో సంఘం నాయకులు సన్మానిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే ఉద్యోగస్తుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు సరైన సకాలంలో వేతనాలు ఇవ్వలేకపోయారని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని. వాటన్నింటిని చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి ఉద్యోగులకు అండగా ఉంటారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆంధ్రప్రదేశ్ నాన్ గేజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ భవనాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన బకాయిలు, ఇతర గ్రాట్యూటీలు తప్పకుండా కూటమి ప్రభుత్వం నుంచి అందుతాయని.. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం గెలుపుకు, కళ్యాణదుర్గంలో నా గెలుపు కోసం అహర్నిశలు పనిచేశారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక ఏడాదో, రెండేళ్లలో పూర్తవవు కాబట్టి కాస్త సమయం పడుతుందని..అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం విబివీ సంఘం నాయకులు మాధవ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ పేరుగాంచిన కాంట్రాక్టర్ మంచి మనసున్న నేత కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు కావడం ప్రజలు చేసుకున్న అదృష్టమని, ఎన్నికల సమయంలో ఎన్జీవో భవన నిర్మాణానికి సహకరించాలని అడిగిన వెంటనే నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి తన గొప్ప మనసును చాటుకున్నారని హర్షధ్వానాల మధ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరంఎమ్మెల్యే సురేంద్ర బాబుకు పట్టు శాలువాతో గజమాలవేసి జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ఎన్జీవో నాయకులు మహిళా అధికారులు పాల్గొన్నారు.

# కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ డేటా అప్లోడ్‌ని 25వ తేదీలోపు పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి , ఎంఐ ట్యాంకులు , గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు అమలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ కి సంబంధించిన డేటా అప్లోడ్ ని 25వ తేదీలోపు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 45 శాఖల నుంచి 300 ఇండికేటర్స్ కి సంబంధించి డేటా పారదర్శకంగా సేకరించి అప్లోడ్ చేస్తామని తెలిపారు. ఆయా శాఖల పరిధిలో సానుకూల ప్రజా దృక్పథంకు సంబంధించి మరింత పురోగతి తీసుకురావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ అశోక్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడీఎస్ పిడి నాగమణి, ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, మైన్స్ డిడి ఆదినారాయణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, సర్వే ఏడి రూప్లనాయక్, డిపిఓ నాగరాజునాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సింగిల్‌విండో చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

- హాజరైన ఎంపి, ఎమ్మెల్యే, ఏడిసిసి బ్యాంకు చైర్మన్



సింగిల్‌విండో అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**యల్లనూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

యల్లనూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో సొసైటీ) చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్‌గా తరిగోపుల అనిల్‌కుమార్, డైరెక్టర్లుగా సుబ్బారాయుడు, రామన్నలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎంపి పార్థసారధి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, , డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా సింగిల్ విండో కార్యాలయం నూతన భవన నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనిల్‌కుమార్, డైరెక్టర్లు సుబ్బారాయుడు, రామన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ జిల్లాలో కనేకల్ సింగిల్‌విండో సొసైటీ మొదటి స్థానంలో వుండగా రెండవ స్థానంలో యల్లనూరు సింగిల్‌విండో సొసైటీ వుండడం హర్షనీయమని సొసైటీ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. మండలంలోని రైతులకు అండగా నిలిచి, రుణాలను అందించడంలో వివక్ష చూపకుండా అందరికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో అందించే అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు రైతులకు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, సర్పంచు కుళ్లాయప్ప నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్‌నాయుడు, టిడిపి నాయకులు రామ కృష్ణారెడ్డి, సదాశివారెడ్డి, రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, శరత్‌కుమార్‌నాయుడు, మోహననాయుడు, పాపానాయుడు, రామచంద్రారెడ్డి, రత్నమయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ మండలంలో 273 వికలాంగ పింఛన్లు తొలగింపు..!

-సదరం ధ్రువపత్రాల పునఃపరిశీలనలో వైద్యులు అనర్హులుగా తేల్చడంతో నిర్ణయం

-వీటితో పాటు 103 డిజేబుల్ పింఛన్ లబ్దిదారులకు పింఛన్ మార్పు నోటీసులు

-పింఛన్ రద్దయిన వారు ఎంపీడీవో కార్యాలయంలో అప్పీల్ దరఖాస్తుకు అవకాశం



ఉరవకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఉరవకొండ మండలంలో 273 వికలాంగ పింఛన్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తొలగించింది. అదేక్రమంలో మరో 103 డిజేబుల్ పింఛన్లను మార్పుకు నోటీసులు జారీ చేసింది. దీంతో పింఛన్ రద్దయిన వారితోపాటు పింఛన్ మార్పుకు నోటీసులు అందుకున్న వారిలో ఆందోళన మొదలైంది. పింఛన్ల చేర్పులు, మార్పులు సెప్టెంబర్ నెల నుండే వర్తించున్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జారీ చేసిన సదరం ధ్రువీకరణ పత్రాలతో అనర్హులు కూడా ప్రతినెలా పింఛన్లు తీసుకొంటున్నారన్న ఫిర్యాదుల మేరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సదరం ధ్రువపత్రాలను పునఃపరిశీలన చేపట్టి వైద్యుల నిర్ధారణ మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ మండలంలో మొత్తం 10,058 మంది పింఛన్ లబ్దిదారులు ఉండగా అందులో వృద్ధాప్య పింఛన్ లబ్దిదారులు 4,905 మంది, వితంతు పింఛన్ లబ్దిదారులు 2,418 మంది, వికలాంగ పింఛన్ లబ్దిదారులు 1,231 మంది, చేనేత పింఛన్ లబ్దిదారులు 580 మంది, ఒంటరి మహిళ పింఛన్ లబ్దిదారులు 198 మంది, చెప్పులుకుట్టే పింఛన్ లబ్దిదారులు 182 మంది, డప్పు కళాకారులు పింఛన్ లబ్దిదారులు 178 మంది, అభయహస్తం పింఛన్ లబ్దిదారులు 155 మంది, ప్రమాదాల్లో కాళ్ళు, చేతులు కోల్పోయిన పింఛన్ లబ్దిదారులు 82 మంది, మంచానికే పరిమితమైన పింఛన్ లబ్దిదారులు 44 మంది, మత్స్యకార పింఛన్ లబ్దిదారులు 36 మంది, హిజ్రాల పింఛన్ లబ్దిదారులు 13 మంది, కుష్ఠువ్యాధిగ్రస్థుల పింఛన్ లబ్దిదారులు 12 మంది, కళాకారుల పింఛన్ లబ్దిదారులు 5 మంది, కల్లుగీత కార్మికుల పింఛనర్లు నలుగురు, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ చేయించుకొంటున్న పింఛన్ లబ్దిదారులు నలుగురు, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్న పింఛన్ లబ్దిదారులు నలుగురు, తలసేమియా వ్యాధిగ్రస్థ పింఛన్ లబ్దిదారులు ముగ్గురు, బోదకాల వ్యాధిగ్రస్థ, కిడ్నీ చిన్నదిగా ఉన్న, కిడ్నీ, లివర్, హార్ట్ మార్పు జరిగిన, రక్తహీనత కల్గిన పింఛన్ లబ్దిదారులు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. ఇందులో 273 వికలాంగ పింఛన్లు పూర్తిగా రద్దు అయ్యాయి. మరో 103 డిజేబుల్ పింఛన్ల మార్పు చేస్తూ నోటీసులు ఇవ్వగా అందులో 44 పింఛన్లను 6వేల రూపాయల నుండి 4వేల రూపాయలకు, 57 మంది పింఛన్లను 15వేల రూపాయల నుండి 6వేల రూపాయలకు, ఒకరి పింఛన్‌ను 18వేల రూపాయల నుండి 4వేల రూపాయలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పింఛన్ రద్దయినవారు మండల పరిషత్ కార్యాలయంలో అప్పీల్ దరఖాస్తు అందజేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు నిర్దేశించిన ఆసుపత్రులకు రీవెరిఫికేషన్‌కు వెళ్లాల్సి ఉంటుందో అప్పీలుదారులకు సచివాలయాల ద్వారా సమాచారం అందుతుందని చెబుతున్నారు. అక్కడ వారు హాజరై రీవెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

- నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించండి
- తప్పులు లేని ఓటరు జాబితా తయారు
- కరువుప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది చంద్రబాబే
- మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రయాణం

4 >>

# మెగా డీఎస్సీ అభ్యర్థుల్లో గందరగోళం...!

- ఫైనల్ కీ, స్కోర్ కార్డు మాత్రమే విడుదల
- ఇంకా విడుదల కాని మెరిట్‌లిస్ట్
- ఎంపికైన అభ్యర్థులకు మెస్సేజ్‌లు వస్తాయని ప్రచారం
- స్పష్టత ఇవ్వని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు




**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మెగా డీఎస్సీ ఫైనల్ కీ, స్కోర్ కార్డు విడుదల అయ్యింది. కానీ మెరిట్ లిస్ట్ విడుదల కాలేదు. ఎంపికైన అభ్యర్థులకు నేరుగా మెస్సేజులు వస్తాయని విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. కానీ రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది.

రాష్ట్ర ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ఈ ఎడాది ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు చేసుకున్నారు. అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 807 పోస్టులు కూడా భర్తీ కానున్నాయి. అభ్యర్థులకు జూన్ 6 నుండి జూలై 2 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (సీబీటీ) నిర్వహించారు. ఈ మెగా డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ కీ ఆగస్టు 2న , స్కోర్ కార్డు ఈనెల 11న విడుదల అయ్యాయి. ఆ స్కోర్ కార్డు ద్వారా తమకు ఎన్ని మార్కులు వచ్చాయని అన్నది అభ్యర్థులు తెలుసుకున్నారు. టెట్ మార్కులలో ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. కానీ ఇంత వరకు విద్యాశాఖ మెరిట్‌లిస్టును విడుదల చేయకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఒక వైపు మెరిట్‌లిస్టు రాదని, మరొక వైపు కేవలం ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే వారి మొబైల్‌కు మెస్సేజ్ వస్తుందని విస్తృత ప్రచారం జరుగుతుంది. దీంతో స్పష్టతలేక అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా కానిస్టేబుల్ ఫలితాలు విడుదల కావడంతో మెరిట్ లిస్టు కూడా విడుదల అయ్యింది. ఆ విధంగా డీఎస్సీకి సంబంధించిన మెరిట్‌లిస్టును విద్యాశాఖ విడుదల చేయకపోవడంతో ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో అన్నది అందరికి తెలియడం లేదు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. గతంలో విద్యాశాఖ డీఎస్సీ ఫైనల్ కీ విడుదల చేసి, వెంటనే మెరిట్‌లిస్టును కూడా విడుదల చేసేది. అప్పుడు ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో, ఏ అభ్యర్థి ఎంపిక అయ్యారో అన్నది అందరికి స్పష్టంగా తెలిసేది. మెరిట్ ప్రకారంగా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేసి ఆ తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలు కేటాయించేది. కానీ ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆ ప్ర క్రియ ప్రకారంగా కాకుండా కేవలం ఫైనల్ కీ, స్కోర్ కార్డును మాత్రమే విడుదల చేశారు. ఇప్పటి వరకు మెరిట్‌లిస్టును విడుదల చేయకపోవడం, నేరుగా మీరు ఎంపికైయ్యారు, పలాన రోజు సర్టిఫికెట్ల పరిశీలను రావాలని అభ్యర్థులకు మెస్సేజ్‌లు వస్తున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు.

**దరఖాస్తుల పరిశీలను టీంలు ఏర్పాటు :**

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలను 40 టీంలను ఏర్పాటు చేస్తూ మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ టీంలకు బుధవారం విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు. మరొక సారి కూడా టీంలకు శిక్షణ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఇచ్చారు. అంతే కాకుండా సర్టిఫికెట్లు పరిశీలనకు ఏర్పాటు కూడా చేస్తున్నారు.

**22న మెరిట్‌లిస్టు విడుదల : డీఈఓ ఎం.ప్రసాద్ బాబు**

మెగా డీఎస్సీకి సంబంధించి ఫైనల్ కీ, స్కోర్ కార్డు విడుదల అయ్యింది. ఈనెల 22న మెరిట్‌లిస్టును కూడా విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా, పాదర్శకంగా నియామక ప్రక్రియ కొనసాగుతుంది. సర్టిఫికెట్ల పరిశీలనకు కూడా ఏర్పాటు చేస్తున్నాము.

# ఉచిత శిక్షణ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగండి



గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి**

గ్రామీణ యువత తమకు ఇష్టమైన రంగాలలో ఉచితంగా శిక్షణ పొంది పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు.

గురువారం పుట్టపర్తి మండలం బ్రాహ్మణ పల్లి నందు భారత ప్రభుత్వము గ్రామీణ మంత్రిత్వశాఖ సహకారంతో కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ను కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఐ. శ్రీనివాసులు తో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో శిక్షణా ఇప్పించి ప్రతి కుటుంబ లో ఒకరిని పారిశ్రామిక వేత్తగా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమన్నారు. ఆ మేరకు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ను ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు భోజన, వసతి సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఈ శిక్షణా కేంద్రంలో ఇస్తున్న కోర్సులకు అదనంగా ఈ బైక్ మెకానిజం, డ్రోన్ ఆపరేటింగ్ ..తదితర సాంకేతికతో కూడుకున్న కోర్సులందు శిక్షణా ఇవ్వాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగం అంటే యజమానిపై ఆధారపడాలని, స్వయం ఉపాధి ఉంటె మీరే యజమాని అవుతారని గుర్తుంచుకోవాలన్నారు. మీలో ఉన్న నైపుణ్యాన్నీ పెంపొందించుటకు ఈ శిక్షణ సహాయ పడుతుందన్నారు. శిక్షణా పూర్తి అయిన వారికి బ్యాంకులు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. మీకు ఎందులో శిక్షణా పొందాలని ఆసక్తి ఉంటుందో అందులో మీరు శిక్షణా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడాలని తెలిపారు. ఈ శిక్షణలో పురుషులకు2 వీలర్,మోటార్ సైకిల్ సర్వసింగ్ / రిపేరు, సెల్ ఫోన్ సర్వేసింగ్ మరియు వినియోగము, ఫొటో/వీడియో గ్రఫి, ఎలక్ట్రికల్ హోమ్ వైరింగ్, ప్లంబింగ్ మరియు శానిటరి, ఎలక్ట్రికల్ మోటార్ మరియు పంపుసెట్ రిపేరు, టైలరింగ్ అండ్ డ్రెస్ డిజైనింగ్ (ఫర్ మెన్) సీసీటీవీ కెమెరా ఇన్ స్టాలేషన్ సర్వీసింగ్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ (ట్యాలీ)కి ఇంటర్ మరియు డిగ్రీ పాసైనవారు అర్హులన్నారు. స్త్రీలకుటైలరింగ్ అండ్ డ్రెస్ డిజైనింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, పెళ్లికూతురు మేకప్ , మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగ్ తయారీ, కూరగాయల బ్యాగుల తయారీ, వస్త్ర చిత్రకళా ఉద్యమి (జర్దోషి, మగ్గంవర్క్) మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్, అగరుబత్తిల తయారీ,క్రొవ్వో త్తులు తయారీ,కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ (ట్యాలీ).పచ్చళ్ల, బేకరీ,ఉత్పత్తులు మరియు మసాల పొడర్లు తయారీ కార్యక్రమాలకు సంబంధించి 12 నుండి 31 రోజుల వరకు శిక్షణా ఇవ్వడం జరుగుతుంది. అభ్యర్థులు శ్రీ సత్య సాయి జిల్లా, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారై ఉండాలి, 19 సంవత్సరం నుండి 45 సంవత్సరాలు లోపు మహిళలు పురుషులు అర్హులు, అభ్యర్థులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండాలి, అభ్యర్థులు కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండవలెను, పై అంశాలలో ఉచితంగా శిక్షణతో పాటు భోజనం మరియు హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం ఎ.వి. రమణ కుమార్, సి బి ఆర్ ఎస్ ఇ టీ ఐ డైరెక్టర్ ఎన్.శాంతి ప్రియ, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, నిరుద్యోగులైన మహిళలు పురుషులు తదితరులు పాల్గొన్నారు...

# గోరంట్ల పారిశుధ్యం పై... మంత్రి పిఏ లు సోషల్ విజిట్

- పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన... మంత్రి వ్యక్తిగత సహాయకులు(పీ ఏ)....
- వారి వెంట... ఎంపీడీవో నరేంద్ర తోపాటు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్



పంచాయతీ కార్యాలయంలో పరిశీలిస్తున్న పిఏ



ఎంపీడీవో ఆఫీసులో సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం.

**గోరంట్ల ఆగస్టు 21 ప్రభాత వార్త**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఎక్కువై వాటి ద్వారా ప్రజలకు జ్వరాలు సోకి ఇబ్బంది పడే పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని నివారణ కోసం ఆ శాఖకు సంబంధించిన అధికారులను పర్యవేక్షణ బాధ్యతలను వేగవంతం చేసే విధంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తన వ్యక్తిగత సహాయకులైన శ్రీనివాసులు మరియు సుమన జయంతి లకు బాధ్యతలు అప్పగించడంతో గురువారం వారు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం మరియు మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని వారి సందర్శించి పారిశుధ్య నివారణ కోసం చేపట్టవలసిన అంశాలు, ఇప్పటివరకు చేపట్టిన విషయాలపై వారు ఆరా తీశారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతం మరియు ప్రధాన రహదారి కి ఇరువైపులా మురికినీటి కాలువలు, చెత్త నిలువలు, నీటి నిల్వలు వంటి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారితోపాటు మండల ఎంపీడీవో నరేంద్ర కుమార్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, ఈఓఆర్డి దేవదానం, సంజయ్ తదితరుల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గోరంట్ల మైదుకూరు పంచాయతీ పరిధిలో జనాభా ప్రాతిపదికన 20 బ్లాక్ లను 40 డివిజన్లుగా విభజించి ఆయా డివిజన్లో ఏకవంతంగా పరిశుద్ధ పనులు చేపట్టాలన్న మంత్రి ఆదేశాల మేరకు స్థానిక అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా గోరంట్ల మేజర్ పంచాయతీ ప్రజల బాగోగులపై మంత్రి ఇంత శ్రద్ధ వహించి వ్యక్తిగత సహాయకులను క్షేత్రస్థాయిలో పంపడం అభినందనీయమని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

02ATP27_02ATP27.qxd 21-08-2025 PM 10:23 Page 1



## తొలగించిన వికలాంగుల పెన్షన్‌ను పునరుద్ధరించాలి

బెలుగుప్ప, ఆగస్టు 21 ప్రభాతవార్త


ధర్నాలో పాల్గొన్న బెలుగుప్ప మండలానికి చెందిన వికలాంగులు

రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల వెరిఫికేషన్ పేరిట వికలాంగుల పెన్షన్‌ను తొలగిస్తున్నటువంటి వాటిని వెంటనే పునరుద్ధరించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు వసంత్‌కుమార్, రాజేష్, రామయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలో వికలాంగుల పెన్షన్లను తొలగిస్తున్నందుకు కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున మండల కేంద్రం, పరిధిలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వికలాంగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వికలాంగుల పెన్షన్లను వరుసగా తొలగిస్తున్నారని, వెంటనే వాటిని పునరుద్ధరించాలని లేని పక్షంలో దశల వారీగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

బెలుగుప్ప, ఆగస్టు 21 ప్రభాతవార్త


తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో, బెలుగుప్ప మండల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు సిఐటియు అనుబంధ సంస్థలతో కలిసి తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ.. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి కనీస వేతనం 26వేలకు పెంచాలని, అంగన్వాడి ఆయాలు పని చేసే కేంద్రాలలో 10వ తరగతి ఫెయిల్ అయిన ఆయాలను పర్మినెంట్ వర్కర్లుగా చేయాలని, ఆన్‌లైన్ యాప్‌లు ఎక్కువగా ఫోన్‌లలో ఉండటం వల్ల వాటిని తగ్గించాలని, మండల పరిధిలో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 4న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సమావేశాలకు అంగన్‌వాడీ సంఘాలను చర్చలకు పిలవలేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతమ్మ, అనసూయమ్మ, శారద, చంద్రకళ, ప్రభావతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 74 వికలాంగుల పెన్షన్లు తొలగింపు

బెలుగుప్ప, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలో అన్ని పంచాయితీ గ్రామాలలో వికలాంగులకు ఇస్తున్న 74 పెన్షన్లు ప్రభుత్వం అనర్హులుగా ప్రకటిస్తు ఇంటింటికీ వెళ్లి సచివాలయ అధికారులు నోటీసులు జారీ చేయడం జరిగింది. పింఛన్లు కోల్పోతున్న సదరు వ్యక్తులు ఎంపిడిఓ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరణ ఇస్తూ.. పింఛన్ల వెరిఫికేషన్‌కు వచ్చిన అధికారులు గతంలో బెడ్డుపై ఉన్న వికలాంగునికి 15వేలు ఇచ్చేవారు, ఇప్పుడు ఆరు వేలు ఇస్తున్నారు. ఆరువేలు ఇస్తున్న వారికి 4వేలు ఇస్తున్నారు. అతి కొద్ది శాతం వికలాంగత్వం ఉన్న వారిని పూర్తిగా తొలగించారు. వికలాంగుల పెన్షన్ పోయిన వారు సదరం క్యాంపుకుపోయి మరల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## అత్యంత వైభవంగా శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం రథోత్సవం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త


శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఊరేగిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లి,లో, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక చెన్నేకొత్తపల్లి కమిటీ వారి ఆధ్వర్యంలో న్యామద్దెల రోడ్డు బస్ స్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం ఆరు రోజులు పాటు పూజలు అందుకొన్నా, ఆరవ రోజు, భక్తజన సందోహంలో శ్రీకృష్ణుని రథోత్సవం ఘనంగా నిర్వహించారు, గురువారం శ్రీకృష్ణుని రథోత్సవం గ్రామంలోని పురవీధుల గుండా మంగళ వాయిద్యాల నడుమ భజన కీర్తనలతో, శ్రీకృష్ణుని నామ స్వరంతో, ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీకృష్ణుని దర్శనం కోసం వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్య తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదం అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అనురాధ, శ్రీనివాస్ రెడ్డి, కిష్టప్ప, రవీందర్ రెడ్డి, చిట్టెమ్మ, బ్రహ్మ, కొల్లారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

లేపాక్షి, ఆగస్టు 21 ప్రభాతవార్త


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రమైన లేపాక్షిలోని రెవిన్యూ కార్యాలయం ముందు గురువారం ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, అంగన్‌వాడి సంఘాల నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సంఘం నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల వేతనాలను కేంద్ర ప్రభుత్వం 2014 నుండి పెంచలేదన్నారు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదన్నారు. అయితే పనిభారం అధికమైందని కానీ జీతాలు మాత్రం పెంచలేదన్నారు. 2024 జులై నెలలో 42 రోజులపాటు అంగన్‌వాడీలు సమ్మె చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం జరుగుతుందని హామీ ఇచ్చారని, అయితే వేతనాలు మాత్రం పెంచలేదన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన పథకాన్ని అంగన్‌వాడీలకు అప్పగించరాదన్నారు. వెంటనే అంగన్‌వాడి సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడి కార్యకర్తలు సంపూర్ణ, శమీరాబేగం, జయమ్మ, నేత్రావతి, తదితరులు పాల్గొన్నారు.

## బాబును నమ్మి జనం మోసపోయారు వైసిపి ఇన్చార్జ్ దీపిక

హిందూపురం ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలంలోని బేవినహళ్లి లో వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రతి గడప గడపకు తిరిగి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్6 హామీలను గాలికి వదిలేశారని చెబుతూ వారు వివరించారు. అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని,(చంద్రబాబుని నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల ప్రజలు మోసపోతున్నారన్నారు. ఈ విషయాలు అన్నింటిని ప్రజలు అందరూ గమనించి రాబోవు రోజులలో ఈప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రాము, సర్పంచ్ ఆనంద్, మాజీ మండల కన్వీనర్ నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్, స్థానిక నాయకులు ఆది, విజి, ప్రసన్న, రామకృష్ణ , వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బండి

డి.హిరెహాళ్ ఆగస్టు 21 ప్రభాతవార్త


నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరై సత్యనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో పూజారి మహేష్ బాబు నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం కు పూజారి కల్పన, పూజారి మహేష్ బాబు దంపతుల ఆహ్వానం మేరకు గురువారం వాల్మీకి సంఘం అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న సభ్యులు, అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి మిత్రులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి పూజల్లో ఆయన పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు పుచ్చుకుని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వతహాగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి తమ కంటూ మంచి ఇల్లు నిర్మించుకోవడం ఎంతో అభినందనీయమని వాల్మీకి సంఘం అధ్యక్షులు మహేష్ బాబు దంపతులను అభినందించి ప్రశంసించారు. మరింత కష్టపడి ఆర్థిక పరిస్థితులను మరింత మెరుగుపరచుకుంటూ సాటి వ్యక్తులతో సఖ్యంగా మెలుగుతూ సమాజంలో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని అప్పుడే మన జన్మకు సార్థకత లభిస్తుందని ఆయన వారికి సూచించారు. అనంతరం రాయదుర్గం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహంకు ఏర్పాటు చేస్తున్న స్టీల్ రాడ్ గ్రిల్ ను ఆయన ఆ సంఘ సభ్యులతో కలిసి పరిశీలించారు. మహర్షి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేస్తున్న గ్రిల్‌ను నిర్మించు విధానము, పైకప్పు ఏర్పాటుచేయడం తదితర విషయాలను గ్రిల్ నిర్మించే కార్మికులకు సూచనలుచేసి పనులు త్వరగా ముగించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, మారంపల్లి నాగరాజు, గొల్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ముద్దాయిలు అరెస్టు

డి.హిరెహాళ్ ఆగస్టు 21 ప్రభాతవార్త

దాడి చేసిన కేసులో ముద్దాయిలైన భార్యా, భర్తను గురువారం అరెస్టుచేసి పంపినట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామానికి చెందిన అన్నదమ్ములైన బసవరాజు, వెంకటరెడ్డి మధ్య భూ తగాదాలు చోటుచేసుకున్నాయని ఎస్ఐ తెలిపారు. భూతగాదా విషయమై ఈనెల 3న తమ్ముడిపై అన్న వదిన దాడి చేయడం తో అరెస్టు చేయడం జరిగిందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు భార్య, భర్త ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టుకు పంపినట్లు ఎస్ ఐ చెప్పారు.

## తక్షణం కనీస వేతనాలు పెంచాలి

డి.హిరెహాళ్ ఆగస్టు 21 ప్రభాతవార్త


మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలను పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్. లోకేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో ఆయన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల యూనియన్ ఆధ్వర్యంలో 150 ఏ జాతీయ రహదారిపై వేతనాలు పెంచాలంటూ నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. వేతనాల పెంపు విషయమై అంగన్వాడీలు దేశవ్యాప్తంగా తలపెట్టిన బ్లాక్ డే ను పురస్కరించుకుని తమ న్యాయమైన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు యూనియన్ సెక్టర్ లీడర్లు రుబీనా, అనురాధ లు మాట్లాడుతూ, అంగన్వాడి కార్యకర్తలకు ఇబ్బందిగా మారిన ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. కనీస వేతనాలను పెంచాలని, ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అంగన్వాడి వర్కర్లకు వర్తింపచేయాలని, గ్రాటివిటీ జీవోలో చోటు చేసుకున్న తప్పిదాలను సరిచేసి కొత్త జీవోను విడుదల చేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ పోరాటాలను రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## సిఐటియు ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలు నిరసన

బ్రహ్మ సముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త


నిరసన తెలుపుతున్న అంగన్వాడి కార్యకర్తలు

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని అన్నిగ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు నల్లదుస్తులు ధరించి తమయొక్క నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ నిరసనను వ్యక్తపరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు అనుబంధ సంస్థ ల పిలుపు మేరకు నిరసన తెలుపుతుఅంగన్వాడీ కార్యకర్తల పై గుదిబండగా యున్న.యఫ్అర్ఎస్‌ను రద్దు చేస్తూ కనీస వేతనం 26000 వేలు చేయాలని సెంటర్ల యందు పనిచేస్తూ పదవ తరగతి ఫెయిల్ అయిన వారిని బేషరతుగా మెయిన్ వర్కర్లుగా ప్రమోషన్ కల్పించాలని గ్రాడ్యూటీ వర్తింప చేయాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని గతనెల రోజులుగా ఆగస్టు 4వ తేదీ నుండి ఆన్ లైన్ కార్య కార్యక్రమాలు స్తంభింప చేసినా ప్రభుత్వం చర్చలకు పిలవలేదని తక్షణం చర్చలు నిర్వహించి తమయొక్క సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బస్టాండ్ కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నిరసనను వ్యక్తపరచారు ఈ కార్యక్రమంలో కళ్యాణ దుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టుఅధ్యక్షు రాలు కే తిప్పిరమ్మ బ్రహ్మ సముద్రం సెక్టార్ లీడర్లు సుజాత. సత్యవతి.వేపులపర్తిసెక్టార్ లీడర్లు సుజాత,త్రివేణి,అనిత, సంతోషమ్మ, ఎర్రమ్మ, భాషీర అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ సభల నిర్వహణ

లేపాక్షి, ఆగస్టు 21 ప్రభాతవార్త


కాలనీని సందర్శిస్తున్న అధికారులు

మండలంలోని పంచాయతీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పిప వీరయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని మానేపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి, బిసి కాలనీలను ఎంపిడిఒ నరసింహమూర్తి, తహశీల్దార్ సౌజన్యలక్ష్మితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీలు, రహదారి సమస్యలు వున్నట్లు కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం టిడిపి కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిపితో పాటు అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అర్జీలరూపంలో ఇవ్వాలన్నారు. అదేవిధంగా వ్యక్తిగత సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఎస్‌సి, బిసి కాలనీల్లో రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నాగరాజు, మండల సమన్వయకర్త ఈ.జయప్ప, ఏఎస్ఐ సర్ఫుద్దీన్, ఏపిఒ చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ అయూబ్, గ్రామ సర్పంచు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పాపిరెడ్డి, నారాయణప్ప, రామచంద్ర, భాస్కర్‌రెడ్డి, హనుమంతు, గంగాధరప్ప, మాధవరెడ్డి, మూర్తి, విజయ్, గోపాలప్ప, సురేష్, మంజు, బాలకృష్ణ, రఘు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు సామరస్యంగా నిర్వహించుకోవాలి -ఎస్ఐ నాగమధు

కనేకల్లో ఆగస్టు 21 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఎస్సై నాగ మధు

వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సామరస్యంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నాగమధు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ మధు ప్రభాతవార్తతో మాట్లాడుతూ కనేకల్ మండలవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలోను వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిర్ణయించిన షరతుల మేరకు అనుమతులు తీసుకొని సామరస్య పూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల న్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రాంతాల్లో మండపాలు నిర్మించకూ డదని, ఫైర్, విద్యుత్, పోలీసుల అనుమతులు ఖచ్చితంగా తీసుకోవాలన్నా రు. వినాయక ఉత్సవాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించే డీజేలు అనుమతిం చబడవని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వినాయక మండపాల కమిటీ వారే బాధ్యత వహించాలన్నారు. చట్టాన్ని ధిక్కరించి ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ లకు వినతిపత్రం ఇచ్చేటప్పుడు గానీ ఎలాంటి రుసుములో చెల్లించాల్సిన అవసరం లేదు ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని ఎస్ఐ నాగమధు తెలిపారు.

## కెవికె శాస్త్రవేత్తలతో పంటల పరిశీలన


పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త

వ్యవసాయ అధికారులు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు లతో కలిసి మండలం లోని బ్రాహస ముద్రం ,తిప్పయ్య దొడ్డి,గుండిగాని హల్లి, వేపులపర్తి, గ్రామాలలోని వివిధ పలు రకాలు పంటలను పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా మొక్క జొన్న లో పోషక లోపల పంటలో యూరియా పొటాష్ ను వేయవలసినదిగా, కందిలో ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందు వలన బ్లైటాక్స్ 1.5 గ్రాములు/ లీటరుకు, లీ 45 3 గ్రాములు/ లీటరుకు మల్టీ కె 1 ఎకరాకు పిచికారి చేయాలి. వేరు శనగ లో సాఫ్ 1.5 గ్రామ్ /లీటరుకు, ఇమిడా క్లోప్రిడ్ 0.3/లీటరుకు నీటితో కలిపి పిచికారి చేయాలి ఆముదము పంట లో హెక్సా కోన జోల్ 1.5 మిల్లీ గ్రాము /లీటరు, ఇమిడా క్లోప్రిడ్ 0.3 /లీటరుకు పిచికారి చేయవలెను టమోటా లో ఎకరాకు konica 350 వాడవల్సిందిగా తెలుపడమైనది. వేరు శనగలో 200 ఎకరాకు జిప్సంను వాడవల్సిందిగా, వేరు శనగ, కంది, ఆముదం అంతర సేద్యం చేయవలసిందిగా ప్రధాన శాస్త్రవేత్తని చంద్రా యుడు, సేద్య విభాగ శాస్త్రవే త్త మల్లి కార్జున తెలపడం జరిగింది. క్షేత్ర పరిశీలనలో సహాయ వ్యవసాయ సంచాలకులు యల్లప్ప, మండల వ్యవ సాయ అధికారి రివిజు గోపాల్, వ్యవసాయ విస్తరణ అధికారి నంద కిరణ్, వ్యవసాయ సహాయకులు లిఖిత పాల్గొనడం జరిగింది అనంతరంఖరీజు202425 గ్రామ స్థాయిలో వ్యవసాయ యంత్రీకరణ బ్యాంకు పథకం కింద ఇచ్చిన శ్రీ కనక రైతు మిత్ర గ్రూపు కు 80 శాతం రాయితీ తో కిసాన్ డ్రోన్ ను ఇవ్వడం జరిగింది. దీని పూర్తి ఖరీదు 9,80,00 సంఘం వాటా 1,96,000, మిగతా మొత్తము ను సంఘం నకు యూనియన్ బ్యాంకు వేపుల పర్తి బ్రాంచ్ ద్వారా రుణ రూపంలో మంజూరు చేయడం జరిగింది. సంఘంను అందులో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు యల్లప్ప కళ్యాణదుర్గ మండల వ్యవసాయ అధికారి రివిజు గోపాల్ వ్యవసాయ విస్తరణ అధికారి నంద కిరణ్, బ్యాంకు మేనేజర్ రమేష్ సందర్శించడం జరిగింది.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

వజ్రకరూర్ ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలంలోని తట్రకల్లు గ్రామానికి చెందిన బాల తిమ్మరాజు (41) అనే వ్యక్తి బుధవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో విష ద్రావకం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై నాగ స్వామి తెలిపిన వివరాల మేరకు... మృతిని భార్య శ్వేత కురువ నాగార్జున అనే వ్యక్తి ఇంట్లో ఫ్రిజ్ లో ఊరగాయను ఉంచడానికి వెళ్లగా ఆమెని వెనుక వైపు నుంచి కౌగలించుకుని, వివస్త్రగా మార్చడానికి ప్రయత్నించాడు. ఆమె గట్టిగా అరిచి అతని నుండి తప్పించుకొని ఇంటికి వచ్చి విషయాన్ని భర్తకు చెప్పింది. కోపొద్రిక్తుడైన మృతుడు నాగార్జునను దండించగా, అసభ్యంగా మాట్లాడుతూ అతనితో పాటు లోకేష్, తిప్పయ్య, ప్రసాద్, రాజశేఖర్ మరి కొంతమంది బంధువులతో కలిసి దాడికి పాల్పడి, ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారు. దీంతో మృతుడు మనస్థాపానికి గురై రాత్రి 12గంటల ప్రాంతంలో పురుగుల మందును సేవించాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికితరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగని చికిత్స నిమిత్తం అనంతపురంకి తరలించమని సూచించారు. అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలోమృతి చెందాడు. మృతుని భార్య శ్వేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తూనట్లు ఎస్సై తెలిపారు. మృతునికిముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్), ఆగస్టు,21 , ప్రభాతవార్త:

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ తొలుత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నందు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం గురించి అన్ని రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు మరియు సూచనలు తెలుపవలసినదిగా కోరారు. జిల్లాలో బూత్ స్థాయి ఏజెంట్ల ను గుర్తించాలని అన్నారు. ఓటరు జాబితాలో తప్పులు గుర్తించి ఉంటే సదరు జాబితాను రాబోవు సమావేశానికి తీసుకు రావాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యం లో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 1819 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితాలను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి సమర్పించవలసినదిగా ఆదేశించియున్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, బిజెపి ఎన్. కళ్యాణ్ కుమార్, బీఎస్పీ ఏ. సుబ్బారాయుడు, కాంగ్రెస్ కె. భరణి, ఆమ్ ఆద్మీ డి. నాగరాజు, సీపీఐ (ఎం), వైఎస్సార్ సిపివెంకటట్, రవి నాయక్, జనసేన అబ్దుల్లా , ఇతర ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన 34 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహణ.

### ఫైనల్ లిస్ట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రకటిస్తారు.

కొత్తచెరువు ఆగస్టు 21 ప్రభాతవార్త.


ఇంటర్వ్యూకి హాజరైన అభ్యర్థులు

శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష లో ఖాళీగా ఉన్న మొత్తం 10 సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు బుక్కపట్నం డైట్ కాలేజ్ నందు విద్యాశాఖ సమగ్ర శిక్ష అధికారులు డీఈవో జి కృష్ణప్ప ఏపీసి డాక్టర్ పి. దేవరాజ్ డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ ఆధ్వరంలో అర్హులైన 34 మందికి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న120 అభ్యర్థులకు గాను 34 మంది అభ్యర్థులు 85 మార్కులతో సాధించిన అభ్యర్థులను ఎంపిక చేశారు మిగిలిన 15 శాతం మార్కులకు మాత్రమే (మౌఖిక పరీక్ష) ఇంటర్వ్యూ నిర్వహించారు అధికారులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 15 మార్కులకు గాను అభ్యర్థులకు సాధించిన మార్కుల తో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది ఫైనల్ గా ఉత్తమ మార్కులు సాధించిన అభ్యర్థులు ఎంపిక చేయబడతా రని సమగ్ర శిక్ష ఏపిసి డాక్టర్ పి దేవరాజ్ తెలిపారు.

## రక్తదానం చేసి సాటి మనిషికి ప్రాణ రక్షకులుగా మారండి

### రాజయోగిని దాది ప్రకాశమని స్మృతి చిహ్నంగా రక్తదాన శిబిరం

### ఈనెల 24వ తేదీ ఓం శాంతి భవనములో రక్తదాన శిబిరం

కళ్యాణదుర్గం, ఆగస్టు 21 ప్రభాతవార్త :


ఓం శాంతి ప్రార్థన మందిరంలో రక్తదాన ప్రచార ఫ్లెక్సీని విడుదల చేస్తున్న దృశ్యం

రాజయోగిని దాది ప్రకాశమని స్మృతి చిహ్నంగా బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మందిరాలలో ఈ నెల 24వ తేదీ ఆదివారం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక బ్రహ్మకుమారి కమలాక్షి తెలిపారు. గురువారం స్థానిక ఓంశాంతి భవనములో రక్తదాన శిబిర ప్రచార ఫ్లెక్సీని విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి కమలాక్షి మాట్లాడుతూ దాది ప్రకాశమణి స్మృతి చిన్నంగా ప్రపంచంలో 130 దేశాలలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కార్యాలయాలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కళ్యాణదుర్గంలోని ఓం శాంతి కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసి సాటి మనిషికి ప్రాణ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న రక్త దాతల సంఘం అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల బలహీనత కలుగుతుందనేది అపోహ మాత్రమేనని రక్త దానం చేయడం వల్ల కొత్త రక్త కణాలు ఉద్భవించి నూతన యవ్వనత్వాన్ని ఇస్తుందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ఇతరులకు పునర్జన్మ నిచ్చే అదృష్టం కూడా కలుగుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో ఎక్కువమంది పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం

ధర్మవరం రూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త


యోగా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరీష్ బాబు

ధర్మవరం పట్టణంలో కళాజ్యోతి సర్కిల్ వద్ద మునిసిపల్ భవనం పైన యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన కేంద్రం ప్రారంభ పూజా కార్యక్రమం బహుజన సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి వ్యక్తిగత ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని యోగ సాధన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి యోగ మరి యు ధ్యానం అమూల్యమైన సాధనాలు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతౌల్యం కోసం ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానాన్ని దైనందిన జీవితంలో భాగంగామార్చుకోవాలి అనిఅన్నారు.మంత్రి సత్యకుమార్‌యాదవ్ సహకారంతో ధర్మవరం పట్టణ ప్రజలకు అందిస్తున్న ఈ యోగ సాధన కేంద్రం, స్థానికుల ఆరోగ్యపరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రతిరోజూ యోగ, ధ్యానం సాధనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ నిర్వాహకులు సాకే ఈశ్వరయ్య, సోమేశ్వర రెడ్డి, సాయి ప్రసాద్, బీజేపీ నాయకులు జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబాటు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, నాగభూషణ, పోతుకుంట రాజు, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, మూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లను నిషేదించాలి


మాట్లాడుతున్న అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఆన్ లైన్ బెట్టింగ్ యాప్, ఇతర అసాంఘిక కార్యక్రమల యాప్‌లను నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జేఏసీ కార్యాలయం జరిగిన పాత్రికేయుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ ఆన్ లైన్‌లో క్రికెట్, లోపల బయట, రోలేట్, పేకాట, ఇతర గేమ్‌లు ఉంటాయని, ఈ కంపెనీ సంస్థలైన బెట్ 365, దాఫాబేట్, బెటవే, స్కై, క్యాసునో, ఢిల్టిన్ రాయల్, మేఘపరి, 1స్ బెట్ వంటి బెట్టింగ్ జరిపే సంస్థలు ఫస్ట్ 100 రూపాయలు వేస్తే 20 రేట్ల ప్రకారం రూ.2,000 వస్తుంది అని ఆఫర్లతో విద్యార్థి, యువకులను ఆకర్షించి తమ యాప్‌లను ప్రమోట్ చేసుకుంటాయని తెలిపారు. విద్యార్థులు యువకులు బెట్టింగ్ యాప్‌లకు అలవాటు పడి, ఈజీ డబ్బు సంపాదనకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకొని, చేసిన అప్పుల డబ్బులను ఎలా కట్టాలో తెలియక ఏమీ అర్థం కాక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి బెట్టింగ్ యాప్‌లను వెంటనే నిషేధించి విద్యార్థి యువకులు ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో పార్థు,రమణ, నాగ, ప్రేమానందలు పాల్గొన్నారు.

## దివ్యాంగులతో దద్దరిల్లి కలెక్టరేట్


నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

రీ వెరిఫికేషన్ పేరుతో తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను యధావిధిగా కొనసాగించాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరా ట సమితి మరియు జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వ ర్యంలో అనంతపురం కలెక్టరేట్ దగ్గర గురువారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహజంచారు. ధర్నాలో బీసీ సంఘాల అధ్యక్షుడు నాగరాజు, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల జేఏసీ నాయకుడు సాకే హరి పాల్గొన్నారు. పెద్ద ఎత్తున దివ్యాంగులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మిదేవి, ఉమ్మడి జిల్లా కోఆర్డి నేటర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర సాంస్క ృతిక విభాగం అధ్యక్షులు లింగమూర్తి, వికలాంగుల సహాయకుడు సుధాకర్‌తో పాటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్, జిల్లా కార్యదర్శి రాజేష్, కళ్యాణ్ దుర్గం పట్టణ అధ్యక్షుడు ఉద్దీప్ సింహా, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ డి.శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎస్సార్ ప్రైమ్ స్కూల్, ఎస్సా ర్ జూనియర్ కాలేజీ గర్ల్స్ క్యాంపస్‌లో రోడ్డు సేఫ్టీ గురించి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు విద్యార్థులకు అవ గాహన కల్పించారు. హెల్మె ట్ ధరించడం వలన ఉపయో గాలు, సీటు బెల్టు పెట్టుకోవడం వలన ఉపయోగాలు, రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలు, రోడ్డుకు ఎల్లప్పుడు ఎడమవైపునే వెళ్లాలి అన్న ముఖ్యమైన విషయాలు ప్రాక్టికల్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి యం.శివ కుమార్, డీన్ కె. రాధాకృష్ణ, ఏజియం సి.జగన్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ వై లక్ష్మిదేవి, కాలేజీ ప్రిన్సిపాల్ డి.నిర్మల, వైస్ ప్రిన్సిపాల్ కె.రవి చంద్ర పాల్గొన్నారు.

## ద్విదశాబ్ది పుస్తకావిష్కరణ సభ

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

"స్పందన" అనంత కవుల వేదిక, ప్రభుత్వ కళాశాల (స్వ) తెలుగు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ కళాశాల(స్వ) కామర్స్ సెమినార్ హాల్ లో "ద్విదశాబ్ది" పుస్తకావిష్కరణ సభ జరుగుతుందని "స్పందన" అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి తెలియజేశారు. "స్పందన" అనంత కవుల వేదిక గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సాహిత్య సేవలను చంద్రశేఖర శాస్త్రి తన సంపాదకత్వంలో "ద్విదశాబ్ది" పేరుతో పుస్తకంగా వెలువరించారు. డా.అంకె శ్రీనివాస్ అధ్యక్షతన, ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి ఆవిష్కరించే "ద్విదశాబ్ది" పుస్తకావిష్కరణ సభకు సాహితీవేత్తలందరూ హాజరై సభను విజయవంతం చేయవలసిందిగా ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షురాలు బుక్కపట్నం హేమమాలిని, స్పందన అధ్యక్షులు తూముచర్ల రాజారామ్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కేఎస్ఎన్ కళాశాలలో డిగ్రీ కోర్సులకు 26 వరకూ ఆన్‌లైన్‌లో అడ్మిషన్ల నమోదుకు అవకాశం

### - ప్రిన్సిపాల్ డాక్టర్ కేసి సత్యలత

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరేందుకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని, ఈ రోజు నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.సి.సత్యలత ఒక ప్రకటనలో తెలియజేశారు. బిఏ, బిఎస్‌సి, బీకాం కోర్సుల ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. 20 నుంచి 26వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. డిగ్రీ కోర్సులో చేరేందుకు ఇంటర్మీడియట్ హాల్ టికెట్ లేదా నంబర్, క్యాస్ట్ సర్టిఫికెట్, మెయిల్ ఐడి, ఫోన్ నంబరు, బ్యాంకు అకౌంట్‌తో లింక్ ఉన్న ఫోన్ పే లేదా గూగుల్ పే లేదా ఏటీఎం కార్డ్, ఆధార్ కార్డ్ తీసుకొని ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని కాపీని మాకు తెచ్చి ఇవ్వాలని ప్రిన్సిపల్ సత్య లత విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుకాని ఎడల మా కాలేజీకి రావచ్చునన్నారు.

**గెస్ట్ లెక్చరర్స్ కావలెను :** అనంతపురం కెఎస్ఎన్ మహిళా డిగ్రీకళాశాలలో తెలుగు, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్,.బీకాం కంప్యూటర్ అప్లికేషన్, సంస్కృతం సబ్జెక్టులలో గెస్ట్ లెక్చరర్స్ కావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీసాయి అయ్యప్ప సేవా సమాజం కమిటీ సభ్యులు రాజీనామా..!

అనంతపురం కల్చరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనంతపురం పాతూరు చెరువుకట్టపై వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం పాలకవర్గం శ్రీ సాయి అయ్యప్ప సేవా సమాజం కమిటీ సభ్యులు కల్లూరు రాము, ఎస్.శ్రీనివాసులతోపాటు కమిటీ యొక్క కోశాధికారి సిరిగుప్ప నాగానందంలు వివిధ కారణాల రీత్యా గురువారం తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరి రాజీనామాలను కమిటీ ఉపాధ్యక్షులు పి.గజేంద్రమోహన్ అధ్యక్షతన ఏర్పాటైన కార్యవర్గ సమావేశంలో ఆమోదించినట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి బి.నాగలింగారెడ్డి తెలిపారు. అలాగే వారి సేవలకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యవర్గ సభ్యులతోపాటు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాయింట్ సెక్రెటరీ బి.కేశవ, ఇసి మెంబర్స్ జి.రాము, ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాలవతో పాటు టీడీపీ నేతలపై నమోదైన కేసు కొట్టివేత



కేసును కొట్టి వేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో పాటు మరో 19మంది టిడిపి నాయకులపై వైకాపా ప్రభుత్వంలో నమోదైన కేసును గురువారం అనంతపురం రెండో స్పెషల్ కోర్టు కొట్టివేసింది. సాక్షులతో పాటు ఇరుపక్షాల వాదోపవాదనలు విన్న కోర్టు ముద్దా యిలపై నమోదైన ఆరోపణలకు తగిన ఆదారాలులేని కారణంగా కేసు కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.

2021 అక్టోబరు 20న ప్రభుత్వానికి వ్యతిరే కంగా రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక నిరసనలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు ఇచ్చింది. అనంతపురం నగర సమీపంలోని 44వ నెంబరు జాతీయ రహదారిపై రవి పెట్రోల్ బంక్ వద్ద 30వ పోలీసు యాక్ట్ ఉల్లంఘిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున నినాదాలు చేస్తూ పాత టైర్స్ కాల్చి నిరసన తెలిపారని, అనంతపురం 4వ పట్టణ పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. అందులో అప్పట్లో టిడిపి అనంతపురం పార్లమెంటు అధ్య క్షుడిగా ఉన్న కాలవ శ్రీనివాసులుతో పాటు ఆపార్టీ జిల్లా నాయకులు శ్రీధర్ చౌదరి, తలారి ఆదినారాయణ, లోకేష్ యాదవ్, మణి రవి, కనుమ చౌదయ్య, గోపాల్ గౌడ్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. దీంతో వారు కోర్టు విచారణకు హాజరవుతూ వచ్చారు. విచారణలో ముద్దా యిలపై తగిన సాక్ష్యాధారాలు పోలీసులు చూపకపో వడంతో గురువారం కేసు కొట్టివేస్తూ జడ్జి తీర్పు వెలువరించారు.

## ఎన్‌టిఆర్ భరోసా పింఛను పథకం (దివ్యాంగుల పింఛనులు) వెరిఫికేషన్‌పై అనుమానాలను నివృత్తి చేయడానికి కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రకటన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ భరోసా పింఛను పథకం (దివ్యాంగుల పింఛనులు) వెరిఫికేషన్‌లో ప్రజల అనుమానాలను నివృత్తి చేయడానికి కలెక్టర్ కార్యాల యం నుంచి ఒక ప్రకటన వెలువరించారు. ఇందులో భాగంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉంది, సమాజంలోని పేద, బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, అస్వస్థత, వితంతువులు, ధీర్ఘకాల వ్యాదిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టు బడి ఉంది. ఇందులో భాగంగా అనారోగ్య, దివ్యాంగుల కేటగిరిల్లో పింఛన్లు తీసు కుంటున్న పింఛనుదారులను ఈ ఏడాది జనవరి నుంచి ప్రత్యేక వైద్య బృందాల ద్వారా పున:పరిశీలించడం జరిగింది. దివ్యాంగులు కాకుండా, 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండి 60 సంవత్సరాలు మించిన వారిని వృద్దుల కేటగిరీలోకి మార్చి రూ.4వేల పింఛనులోకి చేర్చి యున్నారు. అలాగే వికలత్వం 40 శాతం కన్నా తక్కువ ఉండి, వయ స్సు 60 సంవత్సరాల కన్నా తక్కువ ఉన్నవారికి అనర్హులుగా గుర్తించి సచివాల యాల ద్వారా నోటీసులు ఇచ్చియుఉన్నారు. వీరిలో కూడా అర్హత ఉంటె సంబంధిత యంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ల వద్ద అప్పీల్ చేసుకోవ చ్చును. మానసిక వైఐకల్యం(ఎంఆర్ పింఛనులు) కలిగి ఉన్న 18 సంవత్స రాల వయస్సులోపు ఉన్న పిల్లలకు యదావిధిగా పింఛను ఇవ్వడం జరుగు తుంది. ఇందులో ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. పున:పరి శీలనలో కొంత మంది దివ్యాంగులకు తాత్కాలిక సర్టిఫికెట్లు జారి రఅయి రద్దు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ తాత్కాలిక నోటీసులు తీసుకున్న వారిలో ఉన్న వారందరూ సంబంధిత యంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ల వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించియున్నారు. ఇప్పటికి కూడా వైద్య బృందాలు నిర్ధారించిన వైకల్య శాతంలో ఏవైనా తేడాలున్నట్లు గుర్తిస్తే లబ్ధిదారులు తదుపరి అప్పీలు చేసుకునే అవకాశం కూడా ప్రభుత్వం కల్పించడమైంది. అప్పీల్ విధానం : అప్పీల్ నోటీసుతోపాటు అప్పీల్ లెటర్, సంబంధిత ఆధార్ కలిపి ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ వారికి అప్పీల్ సమర్పించాలి. నోటీసు అందించిన 30 రోజుల లోపు అప్పీల్ చేసుకోవచ్చునని కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా వెలువరించారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికపై లోక్ సభ స్పీకర్‌కు నివేదిక ఇచ్చిన బిసాతి భరత్


లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన యువకుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. ఈ సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే ఎన్నికల సంస్కరణపై చర్చించారు. సంవిధాన్ సపోర్ట్ గ్రూప్‌లో భరత్ కీలక సభ్యుడిగా ఉంటూ దేశవ్యాప్తంగా యువ ప్రతిభావంతులచే ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా భారత ఎన్నికల వ్యవస్థలో ఎన్నికల సంస్కర ణల ను ప్రోత్సహించడమే దీని యొక్క ప్రధాన లక్ష్యం. ఈ బృందంలో జాతీయ యువజన అవార్డు గ్రహీతలు, ఎన్ఎస్ ఎస్ అవార్డు గ్రహీతలు అయిన శివ కుమార్, మధిష్ పరీఖ్, సిమర్‌దీప్ సియాల్, రోహిత్, పల్లబ్ బిస్వాస్, నిహారిక, శ్రుస్తి మరియు మంటు కుమార్ పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పిం చారు. ఇందులో బాగంగా దేశ వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సమా వేశంలో బిసాతి భరత్ వన్ నేష న్ వన్ ఎలెక్షన్ ద్వారా పాలనా స్థిరత, ఎన్నికల ఖర్చుల నియంత్రణ, నల్లధనం, మత్తు పదార్థాల దుర్విని యోగం తగ్గిం పు, ప్రజలలో ఓటింగ్ అలసట తగ్గించవచ్చని వివరించారు. దీని వల్ల పరిపాలనా సామర్థం మెరుగు పడి, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపా రు. దీనిపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా యు వత చూపిన నిబద్ధతను అభినందించి, దేశ రాజ్యాంగ విలువల పరిరక్షణలో వారి పాత్రను ప్రశంసించారు.

## ఘనంగా ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం


మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవంను కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజామాచ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు ఎ.నవీన్ చంద్ర హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అతను తన జీవితానుభవాలను పంచుకుంటూ, ఒక వ్యాపారవేత్తగా ఎదగాలంటే అవసరమైన సాహసం, కొత్త ఆలోచనలు, మార్కెట్ విశ్లేషణ, సామాజిక బాధ్యతలపై వివరణాత్మకంగా మాట్లాడారు. వ్యాపారం ప్రారంభించాలన్న సంకల్పం ఉన్న యువత విద్యార్థులకు స్టార్టప్ ప్రయాణం, ఆర్థిక సవాళ్లు, కస్టమర్ ఫోకస్ వంటి అంశాలను ప్రాము ఖ్యతతో వివరించారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి.ప్రసాద్ ప్రసంగిస్తూ పరిశ్రమలో ఎదగాలంటే ఆత్మవి శ్వాసం, సాహసం, మరియు పరిశ్రమతత్వం ఎంత అవసరమో వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి టీ. నాగలక్ష్మి, అధ్యాపక అధ్యాపకే తర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మా అన్న ఎన్టీఆర్ జోలికి వస్తే టిడిపి పార్టీ కి ఓట్లు వెయ్యం


జూనియర్ ఎన్టీఆర్ అబిమానులు

నార్పల ఆగస్టు 21, ప్రభాతవార్త

మా అన్న ఎన్టీఆర్ జోలికి వస్తే టిడిపి పార్టీకి ఓట్లు వేయమని నార్పల ఎన్టీఆర్ ఫ్యాన్స్ గురువారం ఓ ప్రకటనలో చెప్పారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ అనుచిత వాక్యాలపై నార్పల మండలం ఎన్టీఆర్ ఫ్యాన్స్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికే స్ఫూర్తిగా నిలిచిన జూనియర్ ఎన్టీఆర్ లాంటి వ్యక్తిని అసభ్య పదజాలంతో మాట్లాడటం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి సంస్క ృతి రోజురోజుకీ మన తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతుందన్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని ఇలాంటి సంస్క ృతి లేకుండా అంతం చేయాలన్నారు. మేము తెలుగుదేశం పార్టీలో ఎప్పటినుంచో పని చేస్తూ మా ఎన్టీఆర్ అన్నను చూసి టిడిపి పార్టీకి ఓట్లు చేసామన్నారు. కానీ ఎన్టీఆర్ నీ నోటికొచ్చినట్టు దుర్భాషలాడుతూ ఎన్టీఆర్ గారి తల్లిని దూషిస్తూ మాట్లాడటం ఎమ్మెల్యే గారికి సిగ్గుచేటన్నారు. ఎన్టీఆర్ అన్న జనతా గ్యారేజ్ ఆడియో ఫంక్షన్ సందర్భంలో చిన్న ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేస్తూ ఉండగా అది ఎన్టీఆర్ చూసి ఇలా పాలను వృధా చేయకండి అని చెప్పిన ఒక్క మాటతో తెలుగు రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్టీ ఆర్ అభిమా నులు చేయడం గర్వించదగ్గ విష యం అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ మాటలు ఎన్టీఆర్ ఫ్యాన్స్ మనో భావాలను దెబ్బ తీసారని చెప్పారు. ఎమ్మె ల్యే సారు తొందరగా బయటికి వచ్చి బహిరంగంగా ఎన్టీఆర్ కి, ఎన్టీఆర్ తల్లి కి క్షమాపణ చెప్పాల న్నారు. లేనియెడల గొడవలు ఉద్యమలు రూపం దాలుస్తాయని హెచ్చరించారు. మా ఎన్టీఆర్ అన్నకి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. జై ఎన్టీఆర్... ఈ కార్యక్రమంలో సాయి,హర్ష, ఈషా, ఇస్మాయిల్, ప్రతాప్, రఫీ,రాఘవ, ప్రకాశ్, హరి,విష్ణు, వెంకటరమణ , రమేష్, మొదలగు అభిమానం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### - అంగన్వాడీ కార్యకర్తల అధ్యక్షురాలు రమణమ్మ


నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు నలుపు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, మన రాష్ట్రంలో 2019 నుంచి వేతనాలు పెంచలేదు, ఈ కాలంలో పనిభారం పెరిగిందని, 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులై నెలలో వేతనాలు పెంచ ుతామని, ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదని అధ్యక్షురాలు రమణమ్మ పేర్కొన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు ఇచ్చిన ఫోన్లు పని చేయడం లేదు, పోషణ ట్రాకర్, బాల సంజీవని యాప్‌కు ఫోన్లు సపోర్టు చేయడం లేదు, మారుమూల ప్రాంతాలలో నెట్ సమస్య తీవ్రంగా ఉందని, లబ్దిదారులకు ఫోటో క్యాప్చర్, ఓటిపి, ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వా లని పెట్టిననిబంధనలను అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వెంటనే రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీ నేతలను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## పైలట్ ప్రాజెక్టు క్రింద ఎన్నికైన గ్రామాలలోని రోడ్ల పరిశీలన చేసిన డ్వామా పీడీ


రోడ్ల పరిశీలిస్తున్న డ్వామా పీడీ, తదితరులు

కూడేరు, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని అరవకూరు, ముద్దలాపురం గ్రామ పంచాయతీలలో మ్యాజిక్, డ్రైనేజి నిర్మాణమును పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టుటకు రోడ్లను పరిశీలించిన ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష, అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా పిడి సలీం భాషా మాట్లాడుతూ.. మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం వలన కాలువలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఇంకిపోవును, మురికి నీటి సమస్యను తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవడమే కాకుండా క్రిమి కీటకాలు, దోమల సమస్య ఉండదని అదేవిధంగా ఎటువంటి దుర్వాసన, వ్యాధుల సమస్య ఉండదని ఈ డ్రైన్‌లలో నీరు ఇంకిపోవడం వలన భూగర్భజలాలను పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేర య్య, ఈసీరాజేష్ టిఏలు కోమల, మంజునాథ్ సంబంధిత గ్రామపం చాయతీల క్షేత్ర సహాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా గ్రామ సచివాలయాల తనిఖీ

### - డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగ శివలీల


సచివాలయంలో తనికీలు చేస్తున్న డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగశివలీల

కూడేరు, ఆగస్టు 21 ప్రభాత వార్త

స్థానిక మండల కేంద్రం లోని కూడేరు లోని గ్రామ సచివాల యం 1, 2 లను అనంతపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగశివలీల, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వేలన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేయవలసినదిగా సచివాలయ సిబ్బందిని ఆదేశించినారు. అదేవిధంగా సిబ్బందివారిగా వారు చేయుచున్న విధులను సమీక్షించించారు. మండల కేంద్రంలో గలమీ సేవ సెంటర్‌ను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీఓ పోలేరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగలగుడ్డం తాండాలో ఇంటింటికీ బిజెపి


కరపత్రాలు పంచుతున్న బిజెపి నేతలు

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగల గుడ్డం తాండా గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత ్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ బిజెపి సుపరిపాలన కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రదాన మంత్రిగా 11 సంవత్స రాలు పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, ప్రతి సంక్షేమ పథకం కింది స్థాయి ప్రజలకు అందు తున్నాయని, వాటిని ప్రజలు సద్విని యోగ ంచేసు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానవతి వెంక టయ్య, మల్లెల శ్రీనివాసులు, మదిరేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిదనవాడలో ఆరోగ్య శిబిరం


మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి, నిదనవాడ గ్రామాల్లో తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శిభిరాలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న దృష్ట్యా చికిత్స అందిస్తున్నట్లు సిహెచ్‌ఓ గంగాధర్ తెలిపారు. గ్రామాలలోని ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి ప్రజలకు డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న తొట్టెలు, ప్లాస్టిక్ డ్రమ్ములను పారవేయించారు. డ్రైనేజీ కాలువల్లో లార్వాల నిర్మూలనకు అబెట్, ఆయిల్‌బాల్స్ వేశారు. గ్రామాలలో జ్వరంతో ఉన్న ముగ్గురి బ్లడ్ శాంపిల్స్ సేకరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఎంఎల్‌హెచ్‌పి రాధ, రమణ, ఆంజినేయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వీసు నిబంధనలో అమల్లోకి వస్తే పదోన్నతుల మార్గం సుగమం

### - ముఖ్యమంత్రికి వినతి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఏకీకృత సర్వీసు నిబంధనలను అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతుల మార్గం సుగమం చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఏకీకృత సర్వీసు నిబంధనలు కొన్ని సాంకేతిక కారణాల వల్ల అమలు కాకపోవడం వల్ల కొన్ని దశాబ్దాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు దొరకడం లేదని చెప్పారు. ఇతర శాఖల్లో ప్రతి ఉద్యోగి తన సర్వీసులో కనీసం మూడు లేదా నాలుగు పదోన్నతులు పొందుతుండగా ఉపాధ్యాయులు మాత్రం ఒక్క పదోన్నతి కూడా లేకుండానే పదవి విరమణ చేస్తున్నారని అన్నారు. కావున ఏకీకృత సర్వీసు నిబంధనలను అమలుపరచి ఉపాధ్యాయుల పదోన్నతులు కల్పించాల్సిందిగా ఆయన ముఖ్యమంత్రికి విన్నవించారు.



04ATP21FF_04ATP21FF.qxd 21-08-2025 PM 11:17 Page 1



# మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రయాణం

## - గొరిదిండ్ల నుంచి ఆత్మకూరు వరకు బస్సులో వెళ్లిన సునీత

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం చేసేందుకు జనంలోకి వస్తున్న వైసీపీ నాయకులకు చెంప చెల్లుమనిపించడం ఖాయమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభమైన వారం రోజులు గడుస్తున్న నేపథ్యంలో మహిళల స్పందన తెలుసుకునేందుకు గురువారం ఆమె ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. గొరిదిండ్ల గ్రామం నుంచి ఆత్మకూరు వరకు ఆమె మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఎమ్మెల్యే సునీత కూడా జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. అలాగే ఏ పని మీద ప్రయాణం చేస్తున్నారు. బస్సులో ఉచితంగా రావడం వలన మీకు ఎంత మేర డబ్బు ఆదా అవుతోంది. ఈ పథకం రావడం వలన మీకు ఉపయోగం ఉందా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. వంటి వాటి గురించి తెలుసుకున్నారు. మహిళల నుంచి ఈ పథకం పై మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా స్త్రీ శక్తి పథకం అమలవుతుందా లేదా అనే అనుమానం చాలా మందికి ఉండేదన్నారు. కానీ మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నార న్నారు. దీనిపై మహిళల్లో కూడా చాలా సంతోషం వ్యక్తమవు తోందన్నారు. ఇప్పటికే 60 లక్షల మందికి పైగా మహి ళలు ప్రయాణం చేశా రన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయణం విషయం లో ప్రజల నుంచి కొన్ని విజ్ఞప్తులు వస్తున్నా యన్నా రు. కర్ణాటక ప్రాంతానికి వెళ్లే బస్సుల్లో ఏపీ బార్డర్ వరకు ఉచితంగా ప్రయా ణం చేసే అవకాశం కల్పిం చాలన్నారు. అలా చేయక పోతే



మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చాలా మందికి ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉందని.. ఇప్పటికే ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి వరుసగా అమలు చేస్తున్నామన్నారు.

# సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణకు సంబంధిత రెజిమెంట్ ఆర్మీ రికార్డు ఆఫీసుల ద్వారా చర్యలు :

## మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు అవుట్రీచ్ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్పాజీ

అనంతపురము కలెక్టరేట్ ఆగస్టు 21 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణ పార్ట్ 2 ఆర్డర్ అంశాలపై సంబంధిత రెజిమెంట్ ఆర్మీ రికార్డు ఆఫీసుల ద్వారా వేగవంతమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తెలిపారు. ఈ మేరకు మద్రాస్ రెజిమెంట్‌లో పని చేసి రిటైర్ అయిన మాజీ సైనికులు, యుద్ధవీరుల వీర నారీల సమస్యల పరిష్కారం కోసం మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులు గురువారం నాడు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన అవుట్రీచ్ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వీర నారీల సమస్యలపై తాము జిల్లా సైనిక్ బోర్డు నుంచి ఆర్మీ రికార్డ్ ఆఫీసులకు పంపుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఇంకా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆర్మీ అధికారులను కోరారు. ఈ అంశంపై మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు ఆర్మీ అధికారులు మంచి చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నారని, గత సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో అవగాహన మరియు పరిష్కార సమావేశం నిర్వహించడం పట్ల జిల్లా సైనిక సంక్షేమ అధికారి అభినందించారు. నార్పల కు చెందిన గాండ్ల లీలావతి భర్త వరికుంట్ల వెంకట సుబ్బయ్య గత డిసెంబర్ లో జమ్ము కాశ్మీర్ లోని మన దేశ సరిహద్దుల్లో సైనిక విధులు నిర్వహిస్తూ అమరులయ్యారని, సదరు అమర జవాన్ కు సంబంధించి మద్రాస్ రెజిమెంట్ మరియు ఆర్. ఆర్. రెజిమెంట్ల నుండి క్యాజువాలిటీ క్లాసిఫికేషన్ రికార్డ్ పరిశీలించాలన్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ లో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన గోరంట్ల కల్లి తండా అగ్నివీర్ మూడ్ మురళి నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున యాభై లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని, 5 ఎకరాల భూమి, 300 గజాల ఇంటి స్థలాన్ని మురళి నాయక్ తల్లితండ్రులకు ఇటీవల బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అందజేశారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు దాదాపు 14 లక్షలతో మురళి నాయక్ సమాధిని నిర్మించారని, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంజూరు చేసిన రూ. 16 లక్షలతో మురళి నా యక్ సమాధి వరకు సిసి రోడ్డు ను కూడా నిర్మిం చారని తిమ్మ ప్ప తెలిపారు. అలాగే, మాజీ సైనికుల భూముల సమస్యల పరిష్కారం కోసం అనంతపు రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్‌లు చాలా సానుకూలంగా స్పందించి ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరిస్తున్నారని, పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో స్పర్శ్ ఉచిత కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు. అనంతరం, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ నాథ్ లాల్, మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు నుండి వచ్చిన ఆర్మీ అధికారులు సుబేదార్ దొడ్డ రమేష్, హవల్దార్ క్లర్క్ అనీష్, హవల్దార్ ప్రతాప్ రెడ్డి లు మద్రాస్ రెజిమెంట్ కు సంబంధించి వచ్చిన 13 మంది మాజీ సైనికులు, 7 మంది వీర నారీలకు సంబంధించిన అర్జీలను తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించడం పట్ల మాజీ సైనికులు, వీర నారీలు హర్షం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న సైనికుల అధికారి తిమ్మప్పాజీ

# కరువుప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది చంద్రబాబే

## కరువు సీమను సస్య శ్యామలం చేయాలన్నదే సీఎం చంద్రన్న ఆకాంక్ష

## ప్రశాంతి రైల్వే స్టేషన్ సమీపంలో కృష్ణా జలాలకు గంగ పూజ చేసిన ఎమ్మెల్యే ,పల్లె సింధూర రెడ్డి



గంగపూజ నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ఇరిగేషన్ అధికారులు



గంగపూజ నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ఇరిగేషన్ అధికారులు

కొత్త చెరువు ఆగస్టు 21 ప్రభాతవార్త.

రాయలసీమ ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు లో తీసుకొచ్చిన అభినవ శ్రీకృష్ణదేవరాయలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. కొత్తచెరువు మండలం ప్రశాంతి రైల్వే స్టేషన్ సమీపంలోని హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలకు గురువారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి స్థానిక పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా గంగ పూజ కార్యక్రమం నిర్వహించారు. హంద్రీనీవా కాలువలో పారుతున్న కృష్ణా జలాలకు వేద పండితులు రాజేష్ మంత్రోచ్ఛరణాల మధ్య గంగకు పసుపు, కుంకుమ , సారే సమర్పించి పుష్పాభిషేకం చేశారు. అక్కడే . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని కొనియాడారు. అదేవిధంగా ఎడారి ప్రాంతమైన రాయలసీమ కు కృష్ణా జలాలు తీసుకురావాలనే ఆలోచనతో తీసుకొచ్చిన హంద్రీ నీవా ప్రాజెక్టుకు తొలి రూపకర్త టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావే కారణం అన్నారు.

అదే బాటలో ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతోనే హంద్రీనీవా ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి ఇక్కడికి కృష్ణా జలాలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాకముందు ఈ ప్రాంతంలో 1000 అడుగులు తవ్వినా చుక్క నీరు లభించలేదని, ఇప్పుడు 100 అడుగుల్లోపే పుష్కలంగా నీరు దొరుకుతోందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాలనుంచి జీడిపల్లి అక్కడి నుండి మారాలకు సుమారు 370 కిలోమీటర్లు హంద్రీనీవా కాలవ ద్వారా కృష్ణా జలాలు ఈ ప్రాంతానికి వచ్చాయంటే అందుకు ప్రధాన కారకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రత్యేకంగా గుర్తు చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణా జలాలతో అన్ని చెరువులను నింపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు రావడం వల్ల రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా గత ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపే పెన్షన్ల పెంపు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించి నట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రజలు జీవి తాంతం గుర్తు పెట్టుకోవా లని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మాస పుత్రిక అన్నారు. హం ద్రీనీవా రాకముందు ఈ ప్రాం తం ఎడారిగా ఉండేదని టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు హయాం లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి అన్ని చెరువులకు కృష్ణా జలా లు తీసుకురావడంతో ఆ బీడు భూములు నేడు పచ్చని పంట పొలా లుగా దర్శనమిస్తున్నాయని తెలిపారు. 2018లో అప్పటి టిడిపి ప్రభు త్వంలో తాను మంత్రిగా ఉన్నప్పుడే పుట్టపర్తి నియోజకవ ర్గంలో ని ఓడి చెరువు లో 193 చెరువులకు కృష్ణా జలాలు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతోనే శ్రీకారం చుట్టామన్నారు. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి పూర్తిగా గాలికి వదిలేసిం దన్నారు. అంతేకాకుండా బుక్కపట్నం చెరువు కింద నీటి ముంపుకు గురై నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకుం టామని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి కూటమి ప్రభుత్వం దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. హంద్రీనీవా కాలువపై రైతుల విన్నపం మేరకు కొన్నిచోట్ల బ్రిడ్జి నిర్మాణాలు మరియు చెరువులకు నీరు వదిలే ప్రాంతాల్లో తప్పకుండా స్లూయిజ్ గేట్లను ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జిల్లా ఎస్ ఈ రాజా స్వరూప్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర శెట్టి, నియోజకవర్గ కూటమి పార్టీల కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, టిడిపి నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు , పార్టీ జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ ఒలిపి శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ చంద్రశేఖర, సింగిల్ విండో అధ్యక్షులు ముమ్మినేని వెంకట్ రాముడు , బుక్కపట్నం సింగల్ విండో అధ్యక్షులు చెన్న కృష్ణ ,మారాలా సింగిల్ విండో అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు, గూనిపల్లి అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పుట్టపర్తి మండలం పెడబల్లి సింగల్ విందు అధ్యక్షుడు విజయ్ కుమార్ , పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపుదర్తి ప్రకాష్‌రెడ్డి

## - ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం - గొరిదిండ్లలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం - అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం - రూ.3.50 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో తీరనున్న రైతుల విద్యుత్ కష్టాలు

ఆత్మకూరు ఆగస్టు 21 ప్రభాతవార్త

ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ కల్లిబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదీస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తన సొంత గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడుగా మిగిలిపోయారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. మండల పరిధి లోని గొరిదిండ్ల గ్రామంలో రూ.3.50 కోట్ల నిధులతో నిర్మించిన 33-11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఇక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కాగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆతని సోదరుడు కలిసి కమీషన్ల కోసం కక్కుర్తి పడి దౌర్జన్యంతో అరాచకాలను సృష్టించి నిర్మాణ పనులను అడ్డుకున్నారని విమర్శించారు. తొపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అధికారంలో ఉన్న ప్పుడు అభివృద్ధిని గాలికొదిలి కేవలం పరిటాల కుటుంబంపై ఆరోపణలను సందిస్తూ కాలాన్ని వెల్లదీశారని ఫలితంగా గ్రామీణాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందగా తయారైందన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ గడువులోగా నిర్మాణం జరగకపోవటం కారణంగా గొరిదిండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ మం జూరును ప్రభుత్వం రద్దు చేయాలని నిర్ణయిం చటంతో ఒక్కసారి రద్దైతే తిరిగి మంజూరు చేయించటానికి సమయం పడుతుందని తద్వార అనేక గ్రామాల ప్రజలు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సబ్‌స్టేషన్ నిర్మాణం కొనసాగించేలా మేమంతా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరటం జరిగిం దని స్పందించిన ఆయన గొరిదిండల్ల, తొపుదుర్తి, ముత్తనకుంట్ల, రాప్తాడులో సబ్‌స్టేషన్లను మంజూరు చేయటం శుభపరిణామం అన్నారు. త్వరలోనే మిగిలిన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని తెలియజేస్తూ ప్రసన్నయాపల్లి, ఆలమూరు, మన్నీల, సోమలదొడ్డి, దాదులూ రు, మద్దలచె రువు, న్యామద్దల, ప్యాధిండి గ్రామాలకు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌లను మంజూరు చేయాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపామని వివరిం చారు. అనంతరం విద్యుత్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీత సబ్‌స్టేషన్‌లో శిలాఫలకంను ఆవిష్కరించి ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలిస్తూ స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాలను ప్రారంభించి అక్కడి సమీపంలో మొక్కలను నాటారు. ఇక్కడ సబ్‌స్టేషన్ ప్రారంభించటంతో వేలాది కుటుంబాలకు మేలు చేకూరుతుందని తద్వార డి.కే. తండా, ముట్లా, పాపంపల్లి ఇతరత్ర గామా లకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సారా ద్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుండటంతో ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా రూపుదిద్దు కుటుందని తద్వార కూటమి ప్రభుత్వం అభివృ ద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిం దన్నారు. కూటమి ప్రభుత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులతో సాధిస్తున్న ప్రగతిని చూస్తున్న ప్రజలు తాము ఎక్కడికెళ్ళినప్పటికీ బ్రహ్మరథం పడుతున్నారని వెల్లడించారు.



.గొరిదిండ్లలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



.విద్యుత్ సరఫరాలను ప్రారంభిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.



మహిళలతో కలిసి ఫ్రీ బస్సులో ప్రయాణిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట :** మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేలా అనేక పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండల పరిదిలోని గొరిదిండ్లలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత స్త్రీ శక్తి పథకం ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న క్రమంలో మహిళల స్పందనను తెలుసుకునేందుకు ఆత్మకూరు వరకూ ఆమె మహిళలలో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత సైతం జీరోఫేర్ టికెట్ తీసుకుని ఏమి పనిమీద వెళ్తున్నారు.. ఎక్కడి వరకు ప్రయాణం చేస్తున్నారు.. ఉచిత బస్సు ప్రయాణం ద్వార మీకు ఎంత డబ్బు ఆధా అవుతుంది.. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా.. ఈపథకం అమలు ద్వార మీకు ఉపయోగం ఉందా.. అంటూ మహిళలను ప్రశ్నించగా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తూనే రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా బస్సులో ప్రయాణించేలా స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించటం గర్వించదగ్గ విషయం అంటూ తమకెంతో సంతోషాన్ని ఇస్తుందని వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియ జేయటం గమనార్హం. ఎన్నికల్లో ఇచ్చన హామీల్లో బాగంగా సూపర్-6 పథకాలను ఏడాది పాలనలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అమలవు తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని చూసి ఓర్వలేకనే వైసీపీ అధినేత జగన్మో హన్‌రెడ్డి ఆయన బృందం అసత్య ఆరోపణలతో బురద జల్లుతు న్నారని దీంతో జననేతగా చెప్పుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి ప్యాలెస్‌లో జనాలు కరువవ్వటం వారి పార్టీ నాయకులు సైతం ముఖం చాటేస్తుండటతో వెలవెల బోతుందని ఇకనైనా వారంతా ప్రభుత్వాని నిర్మాణాత్మక సలహాలు సూచ నలను ఇస్తూ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈకార్యక్ర మంలో అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించండి

## - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు - ఘనంగా అనంత లక్ష్మి కాలేజీలో ఇండక్షన్ ప్రోగ్రాం

అనంతపురం సిటీ, ఆగస్టు 21 ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతోపాటు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శనరావు సూచించారు. అనంత లక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా మొదటి ఏడాది బిటెక్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు హాజరయ్యారు. తొలుత కళాశాల చైర్మన్ అనంతరాముడు, వైస్ చైర్మన్ రమేష్‌నాయుడులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు తాను కోరిన కోర్సు రాలేదన్న నిరుత్సాహం చెందకుండా తీసుకున్న కోర్సులో ఉన్న భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నత స్థాయికి చేరే దిశగా వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లాలని కమ్యునికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కేవలం తీసుకున్న కోర్సుపైనే కాకుండా నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునే అదనపు కోర్సులపై దృష్టి సారించాలని న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో ఈ విధానం అమలవుతోందన్నారు. స్వయం ప్లాట్‌ఫారంలోకి వెళ్తే అడిషనల్ కోర్సులకు చెందిన సమాచారం ఉంటుందని వాటిలో ఆసక్తి కలిగిన విభాగాలను ఎంచుకుని వాటిని కూడా పొందవచ్చునని సూచించారు. కొత్త టెక్నాలజీపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎఐ ద్వారా ముప్పు ఉందని, అయితే ఏఐ ముప్పులేని రంగాలపై దృష్టి సారించాలన్నారు. కేవలం విద్య మా ర్కులే ప్రామాణికం కాదని నైపుణ్యం ఎంతో ముఖ్య మ న్నారు. విద్యార్థు లు ప్లేస్‌మెంట్‌పై కాకుండా ఎం టర్‌ప్ర్యూనియర్‌గా మా రాలని, విదా ర్యర్థులు ఆలోచనతో వస్తే అవకాశాలు మేము కల్పిస్తామని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూ టింగ్‌కి ప్రాధాన్యత ఇస్తోం దని సాధించాలన్న పట్టుదల ఉంటే క్వాంటమ్ కంప్యూటింగ్‌ని సద్వినియో గం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని సూచించారు. అనంత లక్ష్మి కళాశాలలో విద్యతోపాటు విద్యార్థులకు ప్లేస్‌మెంట్ల కల్పనకు కూడా ప్రాధాన్యత ఇస్తోందని అత్యాధునిక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ అనంత రాముడు మాట్లాడు తూ.. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా తాము అత్యాధు నిక సౌకరార్య లను కల్పిస్తు న్నామన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించడమే తమ కళాశాల లక్ష్యమ న్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సురేంద్రనాయుడు, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి రాజేశ్వరితోపాటు పలువురు డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

# సీనియర్ జర్నలిస్టుల జాతీయ ఫెడరేషన్ అధ్యక్ష,కార్యదర్శులుగా సందీప్,చేకుట్టి ఏపీ జనార్దన్ కు ఉపాధ్యక్ష పదవి అనంత నుంచి పలువురు సీనియర్ జర్నలిస్టులు హాజరు





ప్రధాన కార్యదర్శి చేకుట్టి, అధ్యక్షులు సందీప్ దీక్షిత్,ఉపాధ్యక్షులు భరద్వాజ, జనార్దన్,కార్యవర్గ సభ్యుడు సాంబశివ రెడ్డి

అనంతపురం, ఆగస్టు 21, (ప్రభాతవార్త బ్యూరో)

సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. కేరళలోనీ త్రివేండ్రంలో గత మూడు రోజుల పాటు జరిగిన సీనియ ర్ జర్నలిస్టుల జాతీయ సమావేశంలో వారి కోర్కెల సాధన కోసం జాతీయ ఫెడరేషన్ ఏర్పడింది. గురువారం సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా ఢిల్లీకి చెందిన సందీప్ దీక్షిత్ ,ప్రధాన కార్యదర్శిగా కేరళ కు చెందిన ఎన్ పి.చేకుట్టీ ,ఏపీకి చెందిన టి.జనార్దన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జాతీయ కమిటీ సభ్యులుగా యం.వి.రామారావు, ఎం.నరేంద్రరెడ్డి, ఎస్ నాగార్జున, హెచ్. ఆజాద్ ఎంపికయ్యారు. ప్రతి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేలా జాతీయ కమిటీ సభ్యులను ఎంపిక చేసారు. కార్యనిర్వాహక వర్గంలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులతో మొత్తం 20 మందిని ఎంపిక చేసారు. తిరువనంతపురం లో మూడురోజులపాటు జరిగిన సమావేశాల్లో రెండోరోజు కేరళ అసెంబ్లీప్ర తిపక్ష నాయకుడు,యూడీఎఫ్ నేత సతీషన్ పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు సమావేశంలో మిజోరం గవర్నర్ శ్రీధరన్ పిళ్లే,మాజీ కేంద్రమంత్రి కేవీ.థామస్, మాజీ మంత్రి కునాలీకుట్టీ పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ ,ఆరోగ్య బీమా,తక్షణ అనారోగ్య సహాయం చేయాలని, వారి ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు. తీర్మానాలుసీనియర్ జర్నలిస్టులకు జాతీయ ఫించన్ పథకం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం వారికి ఫించను దేశవ్యాప్తంగా ఒకే విధానంలో అమలు చేయాలని సమావేశం ప్రధానంగా తీర్మానం చేసింది. చాలా రాష్ట్రాల్లో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను వీరు ఎదుర్కొంటున్నారు. కేంద్రం నిధులు ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాల లోని సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ ఇవ్వాలి. దీనిపై కేంద్రం ఒక నిపుణుల కమిటీ వేసి సమస్యను పరిష్కరించాలి. జాతీయ ఆరోగ్య పథకాన్ని కూడా కేంద్రం ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి నిధులు ఏర్పాటు చేయాలి. 2020 కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలి. ప్రకటనల రూపంలో వచ్చే వార్తాసంస్థల ఆదాయంలో జర్నలిస్టుల సంక్షేమ నిధికి కేటాయించాలి. అలాగే కేంద్రం కూడా మ్యాచింగ్ గ్రాంట్ అదే మొత్తంలో ఏర్పాటుచేయాలి. అస్సాంలో పత్రికా స్వేచ్ఛను హరిస్తూ సీనియర్ జర్నలిస్టులు వరదరాజన్, కిరణ్ థాపర్ లపై పెట్టిన దేశ ద్రోహం కేసులను ఉపసంహరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశాల్లో అనంతపురం నుంచి సీనియర్ జర్నలిస్టు లు హిందూ సురేష్, హెచ్ అజాద్, ఎంవి రామారావు, యాడికి చంద్రశేఖర, పట్నం మారుతీ రామ్మోహన రావు, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు..

# తప్పులు లేని ఓటరు జాబితా తయారు

## - పోలింగ్ శాతం పెంచే చర్యలు నిర్వర్తించాలి - ఇఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఇఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు కోరారు. గురువారం మండలకేంద్రంఒలని తహశీల్దారు కార్యాల యంలో ఎన్నికల అధికారులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి మల్లికార్జునుడు మాట్లాడుతూ.. తొలుత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం గురించి అన్ని రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు సూచనలు తెలపాలని కోరారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశ్యంతో జిల్లా ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదే విధంగా ఎన్నికల సమయంలో కాకుండా ముం దుగా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు, తొలగింపు ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశా లపై చర్యలకు జిల్లా ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సుగల యువత ఓటు నమోదువంటి అంశాలపై సూచన లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో శింగనమల తహశీల్దారు శేషారెడ్డి, ఆరు మండలాల తహశీల్దా రులు, ఎన్నికల అధికారులు, ఈడిటి ఖానుం, వైఎస్ఆర్‌సిపి నుంచి బికెఎస్ జడ్పిటిసి నీలంభాస్కర్, రాష్ట్ర నాయకుడు ఎన్‌వి.నారాయణ, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్నప్ప యాదవ్, మండల సహాయ కార్యదర్శి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇఆర్ఓ మల్లికార్జునుడు